ప్రజాశక్తి

గురువారం 14 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

గిరిజన కుటుంబాల
సమస్యల పరిష్కారం కోసం చర్యలు

రాష్ట్ర గిరిజన తెగల కమిషన్ సభ్యులు శంకర్‌నాయక్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

రాష్ట్రంలో గిరిజన కుటుంబాల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన తెగల కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు బాపట్ల మండలం, అడవి పంచాయతీలో గిరిజన కుటుంబాలతో ముఖాముఖి గా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 75 సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వాలూ చేయ లేని విధంగా మన ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గిరిజన కుటుంబా లకు విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికి

గిరిజనులతో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గిరి జన ప్రజలకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభు త్వం చర్యలు తీసు కుందన్నారు. సూర్యలంక అడవి పంచాయతీలో గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమ స్యలు రాష్ట్ర కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. రాష్ట్ర కమిషన్ ఆదేశాల మేరకు సూర్యలంక అడవి పంచాయతీలో గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమ స్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అడవి ▶ 2లో

వైసిపిలో విభేదాలు
కొలిక్కి వచ్చేదెలా.?

- సమీక్షల్లో నియోజకవర్గాల పరిస్థితి తేటతెల్లం
- ఎన్నికల నాటికి సరిదిద్దడం బాలినేనికే సవాల్
- టిక్కెట్లపై స్పష్టత రాక నేతల్లో అంతర్మథనం

మంగళవారం జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎమ్మెల్యేలపైనే నేరుగా ఈయన తమకొద్దం టూ హెచ్చరికలు.. అవినీతికి పాల్పడ్డాడంటూ విమర్శలు.. పాలనలో అడ్డుకుంటున్నాడని ఆరో పణలు.. డబ్బులు తీసుకొని కాంట్రాక్టులు కేటా యించారని ఫిర్యాదులు.. ఏకపక్షంగా వెళుతున్నా రంటూ ఆందోళనలు.. వర్గాలను ప్రోత్సహిస్తు న్నారంటూ ధ్వజమెత్తడాలు.. ఇవన్నీ వైసిపి దక్షిణ జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ఎదుట పార్టీ మండలస్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్యశ్రేణుల ఆవేశపూరిత స్పందనలు..

చాలాకాలంగా పాలకపక్షంలో నాయకత్వ లోపం కారణంగా ఉన్న పరిస్థితి ఏమిటో అద్దం పట్టింది. పాలకపక్షంలో జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేలపై మండలస్థాయి నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టిక్కెట్ ఇవ్వవద్దం టూ ప్రతి నియోజకవర్గంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా అభిప్రా యం వెలిబుచ్చారు. ఒంగోలు, వైపాలెం నియో జకవర్గాల్లో మినహాయిస్తే మిగతా అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో అధినాయకత్వం కూడా తలపట్టుకోవాల్సి వచ్చింది. సంత నూతలపాడు నియోజకవర్గ సమీ క్షలో నాగులుప్పలపాడు ఎంపీపీ అంజమ్మ తన పట్ల దురుసుగా ప్రవర్తించిన ఓ నేత చెంప చెల్లు మనిపించడం విశేషం. బాహా బాహీలకు దిగారు. దర్శి, కనిగిరి నియోజకవర్గాల్లో పరిస్థితి దాదాపు గా చేజారింది. ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు నేరుగా చేశారు. కనిగిరిలో ముఖ్యనేతలు ఎమ్మెల్యే బుర్రాపై ఆరోపణలు చేశారు. దర్శి ఎమ్మెల్యేపై దొనకొండ మండలానికి చెందిన ఓ నేత అవినీతి ఆరోపణలు చేశారు. డబ్బులు తీసుకునే పనులు ఇచ్చారని నేరుగా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. మార్కాపురం నియోజక వర్గంలోనూ ప్రస్తుతం బహిరంగంగానే సాగు తున్న చర్చే అక్కడ హెచ్చరికలకు దారితీసింది. కుటుంబీకులకు చురకలు తప్పలేదు. అన్ని చోట్లా ఎమ్మెల్యేలపై తిరుగుబాటు తప్పలేదు. టిక్కెట్టు ఇవ్వద్దని గట్టిగా చెప్పారు. కొందరు కావాలని చెబితే.. కొందరు ▶ 2లో

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

17 నుంచి 'ఆయుష్మాన్‌భవ' ప్రారంభం ▶ 8లో

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

- బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి
- విద్యార్థులతో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

▶ 8లో

జిల్లా అభివృద్ధి పీట్టని పాలకులు

- వెనుకబడ్డ జిల్లాగా ప్రకాశాన్ని గుర్తించాలి
- 'వెలిగొండ' నిర్వాసితులను ఆదుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ఓట్లు, సీట్ల కోసం పాలకులు పనిచేస్తు న్నారే తప్ప.. ప్రజల బాగోగుల కోసం కాదని, జిల్లా అభివృద్ధి గురించి పాలకులు పట్టించు కోవడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి విమర్శించారు. ప్రకాశం జిల్లా నిజంగా వెనకబడ్డ జిల్లా అని, దీన్ని ఎప్పుడో వెనుకబడిన జిల్లాగా గుర్తించాల్సి ఉందన్నారు. ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం పోరుబాట-పాదయాత్రలో భాగంగా స్థానిక అమ్మవారిశాల బజారులో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన సిపిఎం బహిరంగసభలో ప్రభాకరరెడ్డి ముఖ్య వక్తగా మాట్లాడారు. జిల్లా అభివృద్ధి కోసం ఐక్య పోరా టాలు అవసరమన్నారు. వెనకబడ్డ జిల్లాగా గుర్తించడం కోసం చేసే ఉద్యమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో సాగు తక్కువగా ఉన్న జిల్లా ప్రకాశం అన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

దేశంలో వర్షాలు తక్కువగా కురుస్తున్న ప్రాం తాల్లో ప్రకాశం ఒకటన్నారు. వెనుకబడ్డ జిల్లాగా గుర్తించేందుకు ఇంతటి కరవు పరిస్థితులు చాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోంది పాలకులేనన్నారు. రాష్ట్రంలో వైసిపి పెద్దలు కూడా కేంద్రంలో బిజెపి ఏమి చెబితే దానికి తలూపడం తప్ప మరొకటి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెలిగొండను పూర్తి చేయాలని, నిర్వాసితులను ప్యాకేజీతో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లోగా జిల్లాగా మార్కాపురం చేయకపోతే ఈ ప్రాంతంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య అధ్యక్షత వహించగా నాయకులు కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, కె.రమాదేవి, పి.కల్పన, డికెఎం రఫి తదితరులు పాల్గొని మాట్లాడారు. ముందుగా ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.

టిడిపి జిల్లా నేతలతో మాట్లాడుతున్న నారా లోకేష్

లోకేష్‌తో ఉమ్మడి ప్రకాశం నేతల భేటీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌తో ఉమ్మడి ప్రకాశం నేతలు భేటీ అయ్యారు. రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్.. తదుపరి పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై నారా లోకేష్ నిర్వహిం చిన సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు చర్చించారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్

భవిష్యత్ కార్యాచరణపై చర్చ

రావు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజి, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బిఎన్ విజయ్‌కుమార్, చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో విభేదాలు కొలిక్కి వచ్చేదెలా.?

(మొదటిపేజీ తరువాయి)

వద్దంటే వద్దంటూ హెచ్చరించారు. ఇచ్చినా ఓడిస్తామన్నట్లు చెప్పారు. ఇలాంటి పరిస్థితి ఎమ్మెల్యేలపై ఎందుకు వచ్చిందనేదీ పార్టీ అధిష్టానానికి తెలియదా? అంటే తెలుసనే చెబుతున్నారు. సంక్షేమ పథకాలు తప్ప మిగతా అంశాలపై సిఎం గానీ, అధిష్టానంలోని, ఇతర పెద్దలు గానీ దృష్టి సారించలేదు. పార్టీలో ఏం జరుగుతుందనేదీ మరిచిపోయారు. క్షేత్రస్థాయిలో సమీక్షలు లేవు. మండల స్థాయి నేతల నుంచి అభిప్రాయ సేకరణ అనేదీ లేదు. ఎన్నికల తర్వాత వారితో సమావేశాలే లేవు. దీంతో ఎమ్మెల్యేలు ఏం చేసినా చెల్లుబాటైంది. నియోజకవర్గాలను అవినీతి సామ్రాజ్యాలుగా మార్చేశారు. ప్రతిదానికీ ప్రతిఫలం ఆశించే చేశారు. ఇసుక అక్రమాలు మొదలు రేషన్‌బియ్యం దందాలు, గ్రావెల్, కాంటాక్టుల్లో ఎమ్మెల్యేలకు వాటాలు తప్పలేదు. ఇవన్నీ నేతల మధ్య విభేదాలకు దారి తీయడంతో పాటు ఎమ్మెల్యేలపై పార్టీశ్రేణుల్లో గౌరవం లేకుండా పోవడానికి దారితీశాయి. ఎవరి వాటాలు వాళ్లవే అన్నట్లుగా వసూళ్ల దందాలు నడిచాయి. ఇక పార్టీలోనే వర్గాలను పెంచారు. తమకు అనుకూలంగా ఉన్న నేతలను అందలం ఎక్కించారు. మండలానికొకరిని పెట్టుకొని వసూళ్లకు పాల్పడ్డారు. ఇవన్నీ పార్టీలో అంతర్గత కుమ్ములాటలకు దారితీస్తున్నాయి. ప్రశ్నించిన వారిపైనా కేసులు కూడా ముందుకువచ్చాయి. సంతనూతలపాడు, కనిగిరి నియోజకవర్గాల్లో ఈ తరహా వ్యవహారాలు ఎక్కువగా ఉన్నాయి.

మార్కాపురంలో నేరుగా ఎమ్మెల్యే అవినీతిపైనే ఆరోపణలు బహిరంగంగా సొంతపార్టీ నేతలే చేశారు. అక్కడ టిక్కెట్టు కోసం ప్రయత్నం చేస్తున్న సూర్యప్రకాష్‌రెడ్డి పలుమార్లు విలేకర్ల సమావేశాలు పెట్టి మరీ అవినీతిపై మాట్లాడారు. గిద్దలూరులో ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు లేవు. పాలన, పెత్తనం విషయంలోనే ఆయన్ను ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్నీ నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితులు. ఇవన్నీ కొలిక్కి రావాలంటే ప్రత్యామ్నాయం ఏమిటనేదీ ఇప్పుడు బాలినేనిపై ఉంది. టిక్కెట్లపైనా ఇప్పటికీ ధీమా లేదు. ఇంత ఖర్చు పెట్టుకొని పార్టీలో ఉంటే ఎన్నికల్లో టిక్కెట్టు వస్తుందా? లేదా? అనేదీ నమ్మకం లేదు. ఈ భేటీల్లోనూ స్పష్టత లేదు. ఎమ్మెల్యేలు పట్టు కోల్పోవడంతో ఆశావహులు పెరిగారు. గతంలో ఈ పరిస్థితి పాలకపక్షాల్లో అరుదుగా ఉండేది. ఎమ్మెల్యేలకు పోటీగా నియోజకవర్గాల్లో టిక్కెట్లు ఆశించే వారి సంఖ్య కూడా పెరిగింది. మార్కాపురం నుంచి వెన్నా హనుమారెడ్డి, డాక్టర్ కనకదుర్గ నేరుగా తమకు టిక్కెట్టు ఇవ్వాలని సమీక్షలోనే అడిగారు. దర్శి నుంచి బూచేపల్లి గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా అన్ని చోట్లా పోటాపోటీగా నేతలు యత్నాల్లో ఉన్నారు. వీరందరినీ రేపు టిక్కెట్ల విషయంలో సర్దుబాటు చేయడం పెద్ద సమస్య కానుంది. వీటికి జిల్లా నాయకత్వం పటిష్టంగా లేకపోవడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. మంత్రి బాధ్యతల నుంచి తప్పించాక బాలినేని శ్రీనివాసరెడ్డి కొంత మనస్తాపానికి గురయ్యారు. కోఆర్డినేటర్ పదవి ఇచ్చినా దానిపై ఆయన పెద్దగా దృష్టి పెట్టలేదు. దానికి రాజీనామా చేశారు. పార్టీలో తనకు ప్రాధాన్యతపై ఆయన బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన పలుమార్లు సిఎంతో భేటీలు జరిపి తన అభిప్రాయాలను చెప్పారు. దిద్దుబాటు చర్యలు వేగంగా లేనందున ఆయన కూడా ఏం జరుగుతుందో అని వేచిచూశారు. ఇప్పుడు కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి వచ్చారు. బాలినేనికి పగ్గాలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల్లో గెలుపు బాధ్యతలను తిరిగి ఆయనపైనే పెట్టారు. బాలినేనికి భవిష్యత్ ఓ సవాలుగా ఉంటుందని చెప్పక తప్పదు.

గిరిజన కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీలో 40 సంవత్సరాలుగా గిరిజన కుటుంబాలు రేషన్ కార్డు, పెన్షన్లు, ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని విషయం గుర్తించామన్నారు. అడవి పంచాయతీ గిరిజన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డి.డి రాజ్‌దేబోరా, తహశీల్దార్ సంధ్యారాణి, గిరిజన సంఘాల ప్రతినిధులు దేవరకొండ రాము, కర్రెదుల ప్రసాద్, ఎన్.ధర్మా, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 108లో 1వ బ్లాక్ లో డోర్ నెంబర్ 1-22 కి సంబంధించి యజమాని ప్రసంగి పాండురంగారావు గారి కుమారుడు ప్రసంగి కృష్ణ నివాసం ఉంటున్న గృహం కి సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు..

ప్రసంగి కృష్ణ
మూలగుంటపాడు గ్రామం
శింగరాయకొండ (మండలం)
ప్రకాశం జిల్లా
సెల్: 9848396544

స్థలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం లో నివాసం ఉండే వెల్లలచెరువు శ్రీనివాసరావు తండ్రి కాంతయ్య కి చెందిన కొమ్మినేని వారి పాలెం లోని పెద్ద జంగాలపల్లి శివారు, డాక్యుమెంట్ నెంబర్ 1615/2009, సర్వే నంబర్ 217 గల ఖాళీ స్థలం ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ తీయు నిమిత్తం కొమ్మినేని వారి పాలెం నుండి బల్లికురవ కి బైక్ పై వెళుతుండగా పోయినవి. దొరికినవారు క్రింది చిరునామాకు తెలుపగలరు.

వెల్లలచెరువు శ్రీనివాసరావు
తండ్రి కాంతయ్య
కొమ్మినేని వారి పాలెం
బల్లికురవ (మం)
బాపట్ల జిల్లా
సెల్: 9701170675

స్థలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా మార్టూరు మండలం రాజుగారి పాలెం లో నివాసం ఉండే శృంగవరపు ఈశ్వరమ్మ భర్త చిన వీరలింగం కి చెందిన రాజుగారి పాలెం లోని బొబ్బేపల్లి శివారు, డాక్యుమెంట్ నెంబర్ 1165/2005,సర్వే నంబర్ 444 గల ఖాళీ స్థలం ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ తీయు నిమిత్తం రాజుగారి పాలెం నుండి మార్టూరు కి ఆటోలో వెళుతుండగా పోయినవి. దొరికినవారు క్రింది చిరునామాకు తెలుపగలరు.

శ్రీమతి శృంగవరపు ఈశ్వరమ్మ
భర్త చిన వీరలింగం
రాజుగారి పాలెం
మార్టూరు (మం)
బాపట్ల జిల్లా
సెల్ : 96401191968

సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లోని ఐనముక్కల గ్రామానికి చెందిన దర్శనం పౌలురాజు తండ్రి నాగరాజు అను నేను 2023 సెప్టెంబర్ నెల 10వ తేదిన ఐనముక్కల నుంచి పెద్ద దోర్నాల ఆటోలో వెళుతుండగా బ్యాగ్ జారి క్రింద పడిపోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. అందులో పీపీ 723223 సీరియల్ నెంబర్ గల పదో తరగతి ఒరిజినల్ మార్కుల లిస్టుతో పాటు టీసీ కూడా ఉంది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
దర్శనం పౌలురాజు
తండ్రి నాగరాజు
ఐనముక్కల గ్రామం
పెద్ద దోర్నాల మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9603834944

లింక్ డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తాళ్లూరు గ్రామానివాశీ మునిపల్లె శ్రీరామమూర్తి తండ్రి వెంకటసుబ్బారావు లకు చెందిన పేర్లమిట్ట గ్రామ సర్వేనెంబర్ 170 లో సంతనూతలపాడు రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన లింక్ డాక్యుమెంట్ నెంబర్ 171/95 పోయినది. తేది : 12-09-2023 టంగుటూరు నుండి కొండేపికి నాబండి మీద వెళుచుండగా కె ఉప్పలపాడు దగ్గరకి వచ్చి చూసుకొనగా లింక్ డాక్యుమెంట్ కనిపించలేదు ఎంత వెతికినను దొరకలేదు దొరికిన వారు ఈ కింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిన కోరుచున్నాను

ఇట్లు
చదలవాడ వేణు
తండ్రి వెంచయ్య
టంగుటూరు గ్రామం మరియు
మండలం ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 8096146666

ఇంటర్ మీడియట్ మార్కుల ధ్రువ పత్రములు పోయినవి

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి గ్రామానికి చెందిన పిక్కిలి వెంకట నవీన్ తండ్రి వెంకటేశ్వర్లుకు చెందిన ఇంటర్మీడియట్ మార్కుల ధ్రువ పత్రములు ఇటీవల పొదిలి బస్టాండ్ నుండి గుంటూరుకు వెళ్తున్న సందర్భముగా పొదిలి ఆర్టీసీ డిపోలో పోయినవి. 2020-2022 విద్యా సంవత్సరంలో ఒంగోలు శ్రీ ప్రతిభ కాలేజీ నందు చదువుకున్న నాకు చెందిన రిజిస్టర్డ్ నెంబర్ :2207212557 గల ధ్రువ పత్రములు దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
పిక్కిలి వెంకట నవీన్
తండ్రి వెంకటేశ్వర్లు,
హౌస్ నెం :11-127-1,
బీసీ కాలనీ, పొదిలి,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ :7672050292

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No :125/2023

IN

O. S NO :113/2016

పాలపర్తి సుధాకర్ ..... పిటిషనర్

వర్సెస్

1. పాలపర్తి సురేష్ మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్

ప్రకటన

TO :

R3) వాగుమడుగు హేమంత D/O వెంకట కామేశ్వరరావు, దర్శి రోడ్డు, అద్దంకి టౌన్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై దావాలో మిమ్ములను మూడవ ప్రతివాదిగా చేర్చమని పై పిటిషన్ ను సి. పి. సి, ఆర్డర్ -1 రూల్ -10 ప్రకారం దాఖలు చేయగా పై పిటిషన్ లో మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు దురుద్దేశ పూర్వకముగా తీసుకోనక తిరిగి పంపు చున్నందువలన మీకు పై పిటిషన్ లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టు వారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ పిటిషన్ ను తేది. 27-09-2023 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ వకీల్ ద్వారా గానీ హాజరై పై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై పిటిషన్‌ను మీ పరోక్షముందు తీర్మానించదరని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు,
వాది తరపు న్యాయవాదులు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 204/2018

బిట్వీన్ :
బచ్చు వెంకట కృష్ణమోహన్ ... ప్లెయింటిఫ్
మరియు
కంచర్ల జోష్న మరికొందరు ఇతరులు ... డిఫెండెంట్ టు

4వ ప్రతివాది : కంచర్ల సువర్చల, భర్త వెంకటరావు, పాత ఆంధ్రాబ్యాంకు వీధి, భట్టిప్రోలు మండలం.

పై నెంబరు దావాను తనకు రావలసిన బాకీ నిమిత్తం ప్రతివాదులు మీదు దాఖలు అందులో కంచర్ల సువర్చల, భర్త వెంకటరావు అను ఆమెను 4వ ప్రతివాదిగా చేర్చమని పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు పలుమార్లు నోటీసులు పంపినను మీరు నోటీసులు తీసుకొని కూడా కాలయాపన చేయుచున్నారని అందుకుగాను ఈ ప్రకటన మీకు తెలియ జేయునది ఏమనగా 15-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు ఏమైనా వున్నయెడల తెలుపవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.
వాయిదాతేది: 15-9-2023
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఆర్డరు వేయబడినది.

కందేపు కృష్ణమూర్తి,
న్యాయవాది, శ్రీకాంష్లెక్స్,
నరసరావుపేట.

కోర్టు నోటీసు
ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు :
నరసరావుపేట.
EA 133/2022 in EP 58/2021
in PLC 136/2019

Between :
Jakka Mallikharjuna Rao .
...Petitioner / Decree Holder
And
Annapragada Venkata Subbupoli Hanumantha Rao .... Respondent / JDR

To,
The Respondent / Judgement Debtor,
Annapragada Venkata Subbu Poli Hanumantha Rao, S/o Subba Rao, Record Assistant, Working in ZP High School, Mylavaram Village, Addanki Mandal, Bapatla Dist.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు కోర్టువారు పలుమార్లు నోటీసు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసును అందజేయవలసిదిగా ఆర్డరు వేసియున్నారు. కనుక ది. 11-10-2023న మీరు స్వయంగా గానీ, లేక మీ ప్లీడరుగారి ద్వారా గానీ సదరు నరసరావుపేట కోర్టువారి ముందు హాజరు కావలయును. లేనిచో ఈ పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించ గలరని తెలియజేయటమైనది.

వాయిదాతేది : 11-10-2023

ఇట్లు
దేవళ్ళ భాస్కరరావు,
న్యాయవాది,
నరసరావుపేట.

బహిరంగ పత్రికా ప్రకటన

మా క్లయింట్లు బాపట్ల జిల్లా, చిన్నగంజాం మండలం, సోపిరాల గ్రామ కాపురస్తులైన శిఖరం వెంకటేశ్వర్లు గారి కుమారుడు హరి మోహనరావు అలియాస్ హరిమోహన్, వయస్సు 64 సం.లు, మరియు శిఖరం హరిమోహనరావు గారి భార్య శిఖరం లక్ష్మి, వయస్సు 55 సం.లు, అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్లు రెండవ కుమారుడు శిఖరం రామాంజనేయులు చెడు సావాసాలకు, దుర్వసనములకు బానిసై అప్పులు అయివున్నాడని, మా క్లయింట్లకు మా క్లయింట్లు కుమారుడి అప్పులకు ఎటువంటి సంబంధములేదని, అదేవిధముగా మా క్లయింట్లు సంపాదించుకున్న స్వార్జిత స్థిరచరాస్తులకు మా క్లయింట్లు రెండవ కుమారుడికి ఎటువంటి సంబంధము లేదు. అయితే ఇటీవల కాలంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మా క్లయింట్లకు సంబంధంలేని అప్పులు గురించి మా క్లయింట్లు ఇంటికి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేయుటయే కాక, మా క్లయింట్లపై పోలీసు కేసులు పెడతామని, వారు చెప్పినట్లు చేయకపోతే మా క్లయింటు రెండవ కుమారుడు రామాంజనేయులుని మరియు మా క్లయింట్లును చంపుతామని బెదిరించుచున్నారు. కావున యావన్మందికి తెలియచేయునది ఏమనగా మా క్లయింట్లు రెండవ కుమారుడు చేసిన అప్పులకు మా క్లయింట్లుకు ఎటువంటి సంబంధము లేదని, అదే విధముగా మా క్లయింట్లు స్వార్జిత స్థిర చరాస్తులకు, మా క్లయింట్లు తప్ప, మా క్లయింట్లు రెండవ కుమారుడు రామాంజనేయులుకి ఎటువంటి హక్కు అధికారములు లేవని ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమైనది. కావున మా క్లయింట్లుకు మా క్లయింట్లు కుమారుడు చేసిన అప్పులకు బాధ్యులు కారని, మా క్లయింట్లను చట్టపరంగా బద్దపరచ జాలవు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మా క్లయింట్లు జోలికి వచ్చుటకు వీలులేదు. కావున ఎవరైనా సదరు రామాంజనేయులు చేసిన బాకీలు గురించి, మా క్లయింట్లుని ఇబ్బంది పెట్టినచో మా క్లయింట్లు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. ఇందులకు ఎవరైనా భిన్నముగా ప్రవర్తించిన యెడల మా క్లయింట్లు తీసుకొను చట్టపరమైన, న్యాయపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని ఈ పత్రికా బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఒంగోలు
తేది : 12.09.2023

ఇట్లు
పృధ్వీ బాలసుబ్రహ్మణ్యం,
బి. సుహాసిని,
అబ్దుల్ నబి షేక్,
న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నెం.9247137222

మహారాజశ్రీ
గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ నెం: 689/2021

చీకటి అంజిరెడ్డి ..... వాది

వర్సెస్

పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి ..... ప్రతివాదిలు,

ప్రతివాది చిరునామా

పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి
తండ్రి: రంగారెడ్డి, వయసు 36 సం।లు,
డోర్ నెం: 2-33, పోస్టాఫీసు దగ్గర,
పాపినేనిపల్లి గ్రామం, అర్ధవీడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ: 18-09-2023న వాయిదా ఉన్నది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా నీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో నీ పరోక్షముందు సదరు దావాను తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఎ.తిరుమల ప్రసాద్
న్యాయవాది, గిద్దలూరు
సెల్: 9393442442.

అసభ్య వీడియో కాల్స్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు గత రెండు రోజులుగా అసభ్య వీడియో కాల్స్ వచ్చాయి. అయితే కొందరు కార్యకర్తలు ఫోన్ లిఫ్ట్ చేయడంతో అసభ్య వీడియోలు కనిపించే సరికి ఫోన్ కట్ చేశారు. మరికొందరు కార్యకర్తలు బిజీలో ఉండి ఫోన్‌లు లిఫ్ట్ చేయలేదు. తీరా తమకు ఫోన్ కాల్ ఇలా వచ్చిందంటే తమకు కూడా వచ్చిందంటూ ఒకరిని ఒకరు కాల్ వచ్చిన ఫోన్ నెంబర్ 08074905368 నెంబర్ సరి చూసుకుంటే చాలా మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు అదే నెంబర్‌తో ఫోన్ కాల్స్ వచ్చాయి. తొలుత తమ ఒక్కరికే అలా వచ్చిందని మదన పడి ఎవరికి చెప్పుకోలేదు. అనంతరం ఒక్కొక్కరుగా విషయం బయట పెట్టారు. అందరికి వచ్చాయని నిర్ధారించుకున్నారు. యర్రగొండపాలెం మండలంలోని కొందరికి, త్రిపురాంతకం మండలంలోని దూపాడు సెక్టార్‌లో పని చేస్తున్న

అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ కార్యకర్తలకు అసభ్య వీడియో కాల్స్ వచ్చినట్లు తెలిపారు. వచ్చిన నెంబర్‌ను ట్రూ కాలర్‌లో పరిశీలిస్తే సంపత్ అనే వ్యక్తి పేరు చూపుతుందని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఈ విషయాన్ని సిడిపిఒ ఎం పద్మావతి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని చెప్పడంతో 20 మంది దాకా అంగన్‌వాడీ కార్యకర్తలు యర్రగొండపాలెంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జరిగిన విషయాన్ని రిపోర్టు రాసి అందజేశారు. ఎస్ఐ జి కోటయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తన దృష్టికి రావడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించా

యర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలకు ఒక ఫోన్ నెంబర్ నుంచి అసభ్యకరమైన వీడియో కాల్స్ వస్తుండడంతో విషయాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు తన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో యర్రగొండపాలెంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించడంతో పాటు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను.

ఎం పద్మావతి, సిడిపిఒ, యర్రగొండపాలెం

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చీరాల

రైలు నుంచి జారి పడి గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో బుధవారం ఘటన జరిగినట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు. ఉదయం 8గంటల సమయంలో 30సంవత్సరాల యువకుడు తీవ్రగాయాలతో పట్టాల వద్ద మృతి చెంది ఉన్నట్లు తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. దీంతో జీఆర్పీ ఎస్సై కొండయ్య సిబ్బందితో కలసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని శవపరిక్ష కోసం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుడిచేతిపై బి కుమార్, భారతి అనే టాటూ ఉందని చెప్పారు. రైలు నుంచి ప్రమాదవశాత్తూ పడి మృతి చెందినట్లు పోలీసులు బావిస్తున్నారు. ఇతని ఆచూకీ తెలిసిన వాళ్లు 9440627646 నెంబరుకు తెలియజేయాలని కోరారు.

జోరుగా నాటుసారా

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని ఎం యర్రబాలెం గ్రామంలో జోరుగా నాటుసారా లభిస్తోంది. ఆ గ్రామంలో చాలా మంది వారి పొలాలు, పరిసర ప్రాంతాల్లో నాటుసారా బట్టీలను ఏర్పాటు చేసి సారా కాస్తున్నారు. తయారు చేసిన సారాను రాత్రులందు క్యాన్ల ద్వారా, ప్యాకెట్ల రూపంలో వినుకొండ, దుర్గి, మాచర్ల, ప్రాంతాలకు రహస్యంగా తరలిస్తున్నారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలు చందంగా నడుస్తోంది. రోజుకు ఈ గ్రామం నుంచి వంద లీటర్ల వరకు నాటుసారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తులే చెబుతున్నారు. బంకుల్లో, ఇండ్లలోనే పెట్టుకొని విక్రయిస్తున్నారు. నాటుసారా మత్తులో పడి చాలా మంది యువత మందుబాబులుగా మారుతున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ గ్రామంలో నాటుసారాను నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజరు సుబ్బారావు

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-దరిశి

విద్యుత్ శాఖలో ఉన్న సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలని వినియోగదారులు బకాయిలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజరు డి సుబ్బారావు అన్నారు. బుధవారం ఆయన విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో ఇఇ కరీమ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దరిశి ఎడిఇ పరిధిలో వ్యవసాయంకు సంబంధించిన 770 సర్వీసులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మరు వినియోగం పెంచి విద్యుత్ అంతరాయం తగ్గించాలన్నారు. బకాయిలు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇలు గోపాలరావు, హరిబాబు, ఎడిఇలు పిచ్చయ, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎఇలు ప్రసాద్, వేణుగోపాల్, అన్నిమండలాల విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శంకు చక్ర నామాలు ప్రతిష్ట

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శంకు చక్ర నామాలను ప్రతిష్ట మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దకాపు కోటప్ప కుటుంబీకులు నాగినేని వెంకటసుబ్బమ్మ సంకల్పంతో వారి కుమార్తె కాకుమాని శైలజ సూచనల మేరకు నాగినేని వెంకటరావు, నాగినేని కోటేశ్వరరావు, కాకుమాని లక్ష్మీనారాయణ, కాకుమాని హరికృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ గొర్రెపాటి నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడలు

ప్రజాశక్తి-దరిశి

మండల స్థాయిలో రెండు రోజులపాటు జరిగిన అథ్లెటిక్‌లో క్రీడలు బుధవారం ముగిశాయి. 100 మీటర్ల బాలురులలో ఎబి మోడల్ స్కూల్ విద్యార్థి వినయ్ ప్రథమ బహుమతిని, తూర్పువెంకటాపురం హైస్కూల్ విద్యార్థి శేషయ్య ద్వితీయ బహుమతి, ఎపి మోడల్ స్కూల్ పిఎన్ తేజ తృతీయ బహుమతులు సాధించారు. బాలికలలో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని గౌతమి ప్రథమ బహుమతి, కొత్తపల్లి హైస్కూల్ విద్యార్థిని తబిత ద్వితీయ బహుమతి, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని ఐశ్వర్య తృతీయ బహుమతులు సాధించారు. అదేవిధంగా అన్ని విభాగాలలో గెలుపొందిన విద్యార్థుల పేర్లను పిఇటిలు సాంబశివరావు, అంజిరెడ్డిలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు అనీల్, కొండలు, ప్రసాద్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు

జెసి వారోత్సవాలు స్థానిక కాపు కళ్యాణమండపంలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. బుధవారం విద్యార్థులకు సేవ్ వాటర్-సేవ్ లైఫ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు చిట్టి కథలు, జోక్స్, మరియు తదితర పోటీలను నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమాలకు ఒంగోలు నగరం నుంచి అన్ని పాఠశాలల విద్యార్థులు దాదాపు 1400 మంది హాజరై పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువారం క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు జెసి వీక్ చైర్మన్ జాహ్నవి జనార్ధన్ తెలిపారు. ఐదో రోజు బై ఫ్రం జేసీ కార్యక్రమాన్ని నిర్వహించి ఈ వారం రోజులు పాటు జేసీ సభ్యులకు, నగర ప్రజలకు ప్రత్యేక ఆఫర్లు ఇవ్వనున్నట్లు తెలియజేశారు కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు పి రామాంజనేయులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, స్వామినేని సురేష్, తన్నీరు సురేష్, అపెక్స్ శివకోటి రెడ్డి, నాయుడు మాల్యాద్రి, కసిబిని నాగేశ్వరరావు, లిఖిత చందన, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

వారోత్సవాల్లో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఇసుక అక్రమ రవాణాపై వరుస దాడులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

గత మూడు రోజులుగా బాపట్ల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు చేస్తున్న వరుస దాడులతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. సోమవారం ధరివాది కొత్తపాలెం ప్రాంతంలో రెండు, మంగళవారం పాండురంగపురం గ్రామ పరిధిలో ఒకటి, బుధవారం పట్టణ శివారు ప్రాంతంలో ఒకటి మొత్తంగా మూడు రోజులలో నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సీఐ సుంకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాపట్ల కార్యాలయ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. తమ కార్యాలయం లిమిట్స్‌లో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తవ్వకాలు నిర్వహించినా, రవాణా చేసినా ఉపేక్షించేది లేదని సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. అలాగే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, బెల్టు షాపుల్లో మద్యం నిలువ చేసినా, రవాణా విక్రయాలు నిర్వహించినా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రతి వాహనాన్ని తనిఖీచేసి సరైన అనుమతి పత్రాలు ఉంటేనే ఆ వాహనం ముందుకు వెళుతుందని, లేదంటే నేరుగా స్టేషనుకు

స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్‌తో సెబ్ అధికారులు

వెళ్లాల్సిందేనని చెప్పారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే పెద్దఎత్తున జరిమానాలు తప్పవని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ శివారు కర్లపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీనికి గాను రూ.10వేలు జరిమానా విధించామని, ట్రాక్టర్‌ను సెబ్ కార్యాలయానికి తరలించామని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు

శింగరాయకొండలో నిరాహారదీక్షల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం జరుగుమల్లి మండల టిడిపి పార్టీ ఆఫీస్ దగ్గర జరుగుమల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో 70 మంది బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం మేము సైతం రీలే నిరాహార దీక్షలు కార్యక్రమం జరిగింది. నియోజకవర్గం ఆరు మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారిలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, అనుమోలు సుధా, కె.వసంతరావు, రేగలగడ్డ సీతమ్మ, దగ్గుమాటి సుబ్బారెడ్డి, కె.విజయనిర్మల, పోటు పెద్దబాబు, ఎం.బ్రహ్మేంద్ర, పాతూరి కోటేశ్వరరావు, నలమోతు హరినాథ్, మందాడి శ్రీనివాసరావు, ఎ.బ్రహ్మయ్య, దామా మురళి, పాకల వెంకటేశ్వర్ ఉన్నారు.

దరిశి : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమని దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు అన్నారు. స్థానిక కురిచేడురోడ్‌లో రిలే నిరహారదీక్షలు బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ రిలే నిరహారదీక్షలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు, నాయకులు గాలెయ్య, సుబ్బారెడ్డి, శోభారాణి, మారెళ్ల వెంకటేశ్వర్లు, జూపల్లి కోటేశ్వరరావు, సుబ్బయ్య, అంకయ్య, నెహేమియా, రామారావు, గురవరావులు పాల్గొన్నారు.

కళాశాలకు నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దరిశి

ప్రకాశం జిల్లా దరిశిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సౌకర్యాలకు నిధులు మంజూరు చేయాలని విజయవాడలో ఉన్న విద్యాశాఖామంత్రి బొత్సా సత్యనారాయణను కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ బకోరారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి బొత్సాను కలిసి ఎమ్మెల్యే మద్దిశెట్టి కళాశాల నిధులు గురించి మాట్లాడారు. ఆయన వెంట నాయకులు సుంకర బ్రహ్మానందరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కాలేషా వలి, రాంబాబులు ఉన్నారు.

విద్యాశాఖామంత్రిని కలిసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి

పారిశుద్య పనులు పర్యవేక్షిస్తున్న స్పెషల్ ఆఫీసర్ కె ఉమ

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజశక్తి - చీరాల

పారిశుద్యంపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రామకృష్ణాపురం పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ కె ఉమా అన్నారు. పంచాయతీలో పారిశుధ్య పనులను ఆమె బుధవారం పరిశీలించారు. కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీలో నెల రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్ తెలిపారు. దోమలు నివారణకు ఫాగింగ్, రోడ్ల వెంట బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు అందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోని పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి కోరారు. సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు ఇస్తున్న కరణం వెంకటేష్

బాధ్యతగా విధులు నిర్వహించాలి

ప్రజశక్తి - చీరాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్న వాలంటీర్లు బాధ్యతగావిధులు నిర్వహించాలని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. పట్టణంలో 11మందికి నూతన వాలంటీర్లకు బుధవారం నియామక పత్రాలు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్రు బాబ్జీ, షేక్ కబీర్, కౌన్సిలర్ గోలి స్వాతి, మల్లెల లలితరాజశేఖర్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, తోకల అనిల్, గోలి జగదీష్, షేక్ సుభానీ, చిలుకోటి శ్రీను, మామిడాల సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం

ప్రజాశక్తి - నగరం

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పదకాలు అందజేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. మండలంలోని ఏలేటిపాలెం, చిరకాలవారి పాలెం, బోరమాధిగపల్లి పంచాయతీలలో గడప గడపకు ప్రబుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ పదకాలు అమలు చేస్తున్న జగన్ మళ్లీ సిఎం కావాలని ప్రజలు ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏలేటివారిపాలెం పంచాయతీ వెలమావారిపాలెంకు చెందిన మెరుగుపాల సతీష్ కుటుంబానికి రూ.6లక్షల సిఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. గ్రామంలో రామ మందిరం అభివృద్ధికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం ఎంపిపి మోపిదేవి నిర్మల హరినాథ్, నగరం ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, జడ్పీటిసి మాన్నెం నాగమణి, ఏలేటిపాలెం సర్పంచ్ పి జాఫర్, వైసీపీ జిల్లా కార్యదర్శి నిజాంపట్నం కొటేశ్వరరావు, ఉపసర్పంచ్ నల్లూరి రత్నబాబు, పెద్దలు రాఘవరావు పాల్గొన్నారు.

నీళ్లు లేక.. సాగు అంతంతమాత్రమే..

- వరికి విరామం ప్రకటించిన అధికారులు
- తగ్గిపోతున్న సాగు విస్తీర్ణం
- ప్రాజెక్టుల్లో నీళ్లులేవు వరిసాగు
- అయోమయంలో రైతులు

ప్రజాశక్తి - పర్చూరు

ఖరీఫ్ ప్రారంభం నుండి మొన్నటి వరకు వర్షాభావ పరిస్థితులు వెంటాడుతూనే ఉన్నాయి. ఖరీఫ్ సాగు కోసం పొలాలను సిద్ధం చేసుకున్నా వర్షాలు సకాలంలో పడక పోవటంతో అరకొరగానే రైతులు పంటలు సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులు, కౌలు భూములకు అధిక ధరలు పలకటంతో ప్రధానంగా కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ముగుస్తుండటంతో ఏమి చేయాలో పాలుపోని స్థితిలో రైతులు ఉన్నారు. పర్చూరు సబ్ డివిజన్ పరిధిలో పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, ఇంకొల్లు మండలాల్లో ఖరీఫ్‌లో 45వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా కేవలం 6వేల ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారు. వరి 3వేల ఎకరాలు, మిర్చి 1100ఎకరాలు, జూటు 375 ఎకరాలు,

వర్షాలు లేక నెర్రెలిచ్చిన మిర్చి పాలం

మొక్కజొన్న, మినుము 400ఎకరాలు మాత్రమే రైతులు సాగు చేస్తున్నారు. మిగిలిన పంటలు నామమాత్రంగానే సాగయ్యాయి. పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని పర్చూరు, కారంచేడు మండలాలలో 25వేల ఎకరాల్లో సాగు చేయాల్సి వుంది. గత ఏడాది వైట్ బర్లి పొగాకు, మిర్చి, ప్రత్తికి నాణ్యమైన ధర పలకటంతో అధిక కౌలు చెల్లించి భూములను కౌలుకు తీసుకున్నారు. నేటికి పంటలు వేయకపోవటంతో రైతుల్లో నిరాశ నెలకొంది. వరి సాగు చేసే రైతులకు వ్యవసాయం ప్రారంభం నుంచే కష్టాలు వెంటాడుతున్నాయి.

ప్రాజెక్టుల్లో నీళ్లు లేవు... వరిసాగు వద్దు

ఈ ఏడాది వర్షాలు లేని కారణంగా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా లేదు. దీంతో సాగునీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. వరి పంటకు నీరు ఇవ్వలేమని, రైతులు వరి సాగు చేయవద్దని వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు ప్రకటించారు. వరి సాగు చేసే రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే సాగు చేసేందుకు నారు సిద్ధం చేసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వరి నాట్లు ఇప్పటికే వేసిన రైతులకు నీరు అందించలేమని ఇరిగేషన్ అధికారులు ప్రకటించారని వ్యవసాయాధి కారులు తెలుపుతున్నారు. కారంచేడు, పర్చూరు మండలా లలో సుమారు 30వేల ఎకరాల్లో వరి సాగు చేయాల్సి వుంది. కొమ్మమూరు కాలువ ద్వారా సాగు నీరు అందాల్సి వుంది. సాగు చేసుకుందామన్న తరుణంలో వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు సాగుకు నీరు అందిం చలేమని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని ప్రకటించారు. దీంతో ఏమి చేయాలో పాలుపోక రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్షలు

ఓటమి భయంతోనే ప్రతిపక్షంపై జగన్ దాడి
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బాబుకు తోడు మేము సైతం అనే నినాదంతో వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వద్ద టిడిపి కార్యకర్తలు నిరాహార దీక్ష బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. ఎలాంటి అవినీతి మచ్చలేని చంద్రబాబుపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపార న్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ రెడ్డిలో ఓటమి భయంతోనే చంద్రబాబును అరెస్ట్ చేయించారన్నారు. మరో 6నెలల్లో టిడిపి అధికారం చేపడుతుందని అన్నారు. వైసీపీకి సహకరించే అధికారులు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిం చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, జొన్నలగడ్డ విజయ బాబు, వాకా శేషుబాబు, వేములపల్లి జగన్నా ధరావు, బి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పర్చూరు : టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పిలుపు మేరకు "బాబుతో నేను" నినాదంతో పర్చూరు, యద్దనపూడి టిడిపి కార్యాలయాల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహా లకు పూలమాలవేసి నివాళులర్పించారు. పర్చూరులో రిలే దీక్షలను టిడిపి అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, యద్దనపూడిలో టిడిపి

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

అధ్యక్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి ప్రారంభించారు. కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల కండువాలు మెడలో వేసుకుని దీక్షలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

అద్దంకి : ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురు టిడిపి నిరాహార దీక్ష శిబిరం బుధవారం ప్రారంభించారు. దీక్ష శిబిరాన్ని నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మనం త్రిమూర్తులు, నర్రా గోపాలరావు, మల్లాది శ్రీనివాసరావు, లహరి ప్రారంభించారు. టిడిపి బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ ధర్మ వరపు నాగేశ్వరరావు మాట్లాడారు. చంద్ర బాబు అరెస్టును ఖండించారు. కక్షపూరితం గా కేసులు పెట్టారని అన్నారు. విచారణలో న్యాయం గెలుస్తుందని అన్నారు. దీక్షల్లో నాగినేని రామకృష్ణ, సంధిరెడ్డి శ్రీనివాస రావు, గోరంట్ల లక్ష్మణదాస్, చిన్ని శ్రీనివాస రావు, కుందారపు రామారావు, గోగులమూ డి రాజశేఖర్, మాగులూరు గోపికృష్ణ, పి గోపికృష్ణ, బి రామాంజనేయులు, బి నాగరాజు, పి రామాంజనేయులు, ఎస్కె

పర్చూరులో దీక్షల్లో టిడిపి నేతలు

మదీనా, నర్రా రవీంద్రనాథ్, ఎస్కె రహీం కూర్చున్నారు. కార్యక్రమంలో వి పూర్ణ, కాకాని అశోక్, నర్రా గోపాల్, చండూరు మురళి, మల్లాది శ్రీనివాసరావు, పరిటాల పవన్ కుమార్, అంగలకుర్తి హనుమయ్య, పొన్నలూరు కిరణ్ కుమార్, వేముల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రేపల్లె : కక్ష సాధింపుతోనే జగన్ కుట్ర పన్నారని టీడీపి రాష్ట్ర కార్యదర్శి గూడ పాటి శ్రీనివాసరావు ఆరోపించారు. అమ్మ వారి ఆలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం వదిలేసి ప్రతిపక్షంపై కక్షగట్టారని అన్నారు. జగన్‌కు ఉన్న అవినీతి బురదను అందరికీ అంటించాలనే ప్రయత్నమే స్కిల్‌డెవప్‌మెంట్ కార్పొరేషన్ స్కాం సృష్టి అని అన్నారు. రాష్ట్రంలో అటవిక పాలన నడుస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యం ఖూనీ జరుగుతోందని ఆరోపించారు. ఇసుక, మద్యం, గంజాయి, మట్టి, రేషన్ బియ్యం మాఫియా నడుస్తుం దని అన్నారు. వైసిపి పతనం ప్రారంభమైం దన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ అనగా ని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, జీవి నాగేశ్వర రావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, టీడీపీ లీగల్ సెల్ నాయకులు ధర్మతేజ, కె వెంకటేశ్వ రరావు, చింతారావు, యలవర్తి లక్ష్మీ, గౌరీ రామకుమారి పాల్గొన్నారు.

చీరాల : స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయం వద్ద ఎన్టిఆర్ చిత్రపటంతో టిడిపి ఇన్చార్జి కొండయ్య ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. దీక్ష అనంతరం యువ నాయకులు ఎం అమ ర్నాథ్ నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమిం పచేశారు. దీక్షలలో నాసిక వీరభద్ర య్య, గజవల్లి శ్రీనివాసరావు, తేలప్రోలు నాగేశ్వర రావు, రామాంజనేయులు, కౌతరపు జనార్ద నరావు, షేక్ కరీముల్లా, నజీర్ దూదేకుల, షేక్ రజాక్, షేక్ గౌస్, యర్రా శివ మల్లేశ్వరి, పాకల పాండు, కౌతరపు నాగేశ్వరి, లావేటి శ్రీనివాస్ తేజ, పులిపాటి శేఖర్, ఎస్కె లాల్ అహ్మద్ పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బుధవారం మౌనదీక్ష చేశారు. మాజీ ఎఎంసి చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి మాట్లాడుతూ వైసిపి కక్ష సాధింపు ధోరణితో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసిందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర, పాతురి అదిలక్ష్మి, షేక్ కాలేషావలి, నగినేని వెంకటేష్, యార్లగడ్డ సురేష్, కొల్లా భాస్కర్, విలేకర్ శ్రీను, పైడి మనోహర్, వెంకట్రావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

పెన్షన్లు పంపిణీ చేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

ప్రజాశక్తి - పంగులూరు

అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వైసిపి ఇన్చార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం జరిగిన రెండవ విడత మంజూరైన 136మందికి పింఛన్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో రామాంజ నేయులు అధ్యక్షత వహించిన సభలో పంగులూరు సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, మరో ఉపాధ్యక్షురాలు పొన్నూరు రామాంజమ్మ, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకటసుబ్బారావు, కొండమూరు సర్పంచి బండి శివకుమారి పాల్గొన్నారు.

చీరాల : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమమం బుధవారం పేరాల శృంగారపేటలో నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్రుబాబ్జి, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, కౌన్సిలర్‌లు, నాయకులు, మునిసిపల్ డిఇ ఐశయ్య పాల్గొన్నారు.

విద్యార్థినిలతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి పోతుల సునీత

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు : పోతుల

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులందరూ కష్టపడి చదువుకుంటూ జీవితంలో రాణించాలని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండలంలోని ఈపురిపాలెం స్లైట్ కట్ వద్ద కస్తూరిభా బాలికల వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను, తరగతి గదులను పరిశీలించారు. హాస్టల్లో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈసందర్భంగా హాస్టల్ నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మెల్సీ సునీతను సన్మానించారు.

త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకోవాలి

- 18 ఏళ్లు నిండిన వారందరికీ ప్యాకేజీ ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

అరక దున్నుతూ రైతన్న కష్టాలు తెలుసుకుంటున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి-పెద్దారవీడు

ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంత ప్రజల బాగు కోసం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లోని నిర్వాసితులు తమ కన్నతల్లి లాంటి ఊరును వదులుకునేందు త్యాగం చేశారని, అందుకు పెద్ద మనసుతో అంగీకరించిన వారికి ప్రభుత్వం ఎంత సాయం చేసినా తక్కువేనని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి పేర్కొన్నారు. సిపిఎం పోరుబాట-పాదయాత్ర మండలపరిధిలోని సుంకేసుల గ్రామానికి మంగళవారం రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా పోరుబాట- పాదయాత్ర బృందం ఆ గ్రామంలోని పరిస్థితులు, అక్కడి నిర్వాసితుల ఆర్థిక ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు ప్రారంభమై రెండున్నర దశాబ్ద కాలం గడిచినా నేటికీ తమకు ప్యాకేజీ ఇవ్వలేదని తెలిపారు. వయోభారంతో కొందరు ప్యాకేజీ తీసుకోకుండానే చనిపోయారన్నారు. ప్యాకేజీ వస్తుందన్న నమ్మకం కూడా కలగడం లేదని ప్రభుత్వ తీరుపై నిర్వాసితులు పాదయాత్ర బృందం ఎదుట అసహనం వ్యక్తం చేశారు. స్థానికంగా మౌలిక వసతులు కూడా ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. కనీసం విద్యుత్ దీపాలు కూడా వెలగడం లేదన్నారు. ఎలాగూ ఎత్తిపోయే గ్రామం అని అభివృద్ధి పనులు చేపట్టడం లేదని వాపోయారు. సమస్యలతో తాము అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను వీలైనంత త్వరగా పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరారు.

సుంకేసుల డ్యాంను సందర్శిస్తున్న సిపిఎం పాదయాత్ర బృందం

సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న జివి కొండారెడ్డి

ఈ సందర్భంగా జివి.కొండారెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజి త్వరగా ఇస్తే బాగుంటుందన్నారు. ఎప్పుడు ఇస్తారో కూడా తెలియడం లేదన్నారు. అసలు ఇస్తారో లేదో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. ఎప్పుడో పొలాలు, గృహాలు ప్రభుత్వానికి అప్పజెప్పారన్నారు. వారికి పునరావాస కాలనీలు నేటికీ సిద్ధం చేయలేదన్నారు. ఇచ్చే రూ. 12.50 లక్షల ప్యాకేజి సరిపోదన్నారు. దాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములకు ఇచ్చిన పరిహారం అప్పట్లో రూ.లక్ష లోపేనన్నారు. దాన్ని మరోసారి పరిశీలించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. నిర్వాసితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. గ్రామాలు ఖాళీ చేస్తే సెంటు భూమి లేని రైతులు, కూలీలుగా బయటకు రావాల్సిన పరిస్థితి నిర్వాసితులకు ఎదురవుతోందన్నారు. ప్యాకేజి జాబితాలో గ్రామం ఖాళీ చేసే చివరి రోజు వరకూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పాలకులు వివక్ష మాని నిర్వాసితులను ఆదుకోవాలన్నారు. బుధవారం ఉదయం గ్రామం నుంచి బయలుదేరిన పాదయాత్ర బృందం సుంకేసుల డ్యాం వద్దకు వెళ్లి పరిశీలిం చారు.అనంతరం పుచ్చకాయ లపల్లి, మార్కాపురం మండలంలోని జమ్మనపల్లి, కోలభీమునిపాడు, వేములకోట మీదుగా మార్కాపురానికి చేరారు. మార్గమధ్యలో పొలాల్లోని రైతులతో కలిసి పనిచేస్తూ... వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో డికెఎం.రఫి, కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, వినోద్, బి.రఘురామ్, మాల్యాది, బి.కల్పన, కంకణాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అవినాష్‌ను అభినందిస్తున్న పీడీ, హెచ్‌ఎం

అవినాష్‌కు కాంస్య పతకం

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థికి రెజ్లింగ్ పోటీలలో జాతీయస్థాయిలో క్యాంస పతకం దక్కినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తులిబిల్లి అశోక్‌బాబు పేర్కొన్నారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీడీ మాట్లాడారు. ఈనెల 8 నుంచి 11 వరకూ హర్యానాలోని రోతక్ ఇండోర్ స్టేడియంలో జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి అవినాష్ అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి కాంస్య పతకం సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సరస్వతి, సుకన్య, అన్నపూర్ణ, విజయలక్ష్మి, రాబర్ట్, రమేష్, శ్రీను గ్రామస్తులు అవినాష్‌కు అభినందనలు తెలియజేశారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

క్రీడలు ప్రారంభం

తర్లుపాడు : స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ప్రధానోపా ధ్యాయుడు ఎం.సుధాకర్ బుధవారం ప్రారంభించారు. అండర్ -14,17 విభాగాల్లో బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీలకు కోఆర్డినేటర్‌గా సిహెచ్.నాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటేశ్వర్లు,రాజశేఖర్, అచ్చయ్య, సుబ్బలక్ష్మి, కాశీఈశ్వరి,స్వామికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌జెడి

డ్రాపవుట్స్‌పై ఆర్‌జేడీ ఆరా

కంభం రూరల్ : కంభం మండల విద్యా శాఖ కార్యాలయాన్ని ఆర్‌జెడి వివిఎస్. సుబ్బారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రగతి, నాడు-నేడు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. మండలంలోని విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి, స్కూల్ డ్రాప్ ఔట్ మరియు సిస్టమ్ డ్రాపవుట్స్ తదితర విషయాలపై ఆరా తీశారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా విభాగాలలో వీర్ గాథ0.3 రిజిస్ట్రేషన్ మరియు అప్లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ చంద్ర మౌళీశ్వర్, ఎంఇఒ బి.మాల్యాద్రి, శార్వాణి,సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

మాదాల కోటయ్య, నరసయ్యకు ఘన నివాళి

మాట్లాడుతున్న ఎస్‌కె.మాబు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మాదాల కోటయ్య, మాదాల నరసయ్య 73వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని మైనంపాడు గుల్లవాగుస్తూపాల వద్ద సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మాబు మాట్లాడుతూ అప్పట్లో కమ్యూనిస్టులు తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, నైజాం నవాబుకు, దొరల పాలనకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ పోరాటాలకు ఈ ప్రాంతంలోని కమ్యూనిస్టులు మద్దతు ఇస్తున్నారన్నా సాకుతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మలబార్ సైన్యాన్ని రంగంలోకి దింపి మైనంపాడులో క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. అన్యాయంగా మాదాల కోటయ్య, మాదాల నరసయ్యను ఎన్‌కౌంటర్ చేసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచాలని చూసిందన్నారు. అనంతరం ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం అన్ని ప్రాంతాలకు పెద్దఎత్తున విస్తరించి ప్రజాసమస్యల పరిష్కారం కోసం కషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజల మధ్య మతతత్వాన్ని ,ప్రాంతీయ తత్వాన్ని ,కులవిద్వేషాన్ని రగిలిస్తున్నట్లు తెలిపారు. దేశంలో నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందన్నారు. ధరలు రోజురోజుకు పెరుగుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని హరిస్తూ రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్ష పార్టీలు బిజెపికి లొంగి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ దశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిఎం పోరాడుతూ రైతులు ,కార్మికులు ,వ్యవసాయ కార్మికులు, ప్రజా సమస్యలపై నికరంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు కలలు కన్న సమసమాజం కోసం సిపిఎం నిరంతరం కషి చేస్తుందన్నారు. తొలుత కోటయ్య నరసయ్య స్తూపాలకు షేక్ మాబు, నెరుసుల వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళి అర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నెరుసుల వెంకటేశ్వర్లు, కిలారిపెద్దబ్బాయి ,అద్దంకి భగత్ సింగ్ , కరిచేటి హనుమంతరావు, షేక్ కమల్ ,షేక్ నాయక్ ,తన్నీరు సుబ్బారావు ఉన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్

మాట్లాడుతున్న జి.రమేష్

ఒంగోలు కలెక్టరేట్ :

జిల్లాలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట - పాద యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ తెలిపారు. ఒంగోలు నగర సమగ్ర అభివృద్ధికై చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచార యాత్ర బుధవారం నిర్వహిం చారు. నగరంలోని 43, 44, 45, 46, 47, 48, 49, 50 డివిజన్లలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జి. రమేష్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాకు నిధులు కేటాయించాలన్నారు. ఒంగోలు నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. నగర ప్రజలకు ప్రతి రోజు మంచినీరు ఇవ్వాలంటే ముఖ్యమంత్రి హామీ మేరకు రూ. 400 కోట్లు విడుదల చేయాలన్నారు. శివారు కాలనీలకు మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు పోతురాజు కాలువ ఆధునీకరించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందన్నారు. వర్షాలు పడినప్పుడు నగరంలోని రోడ్లు జలమయం అవుతున్నాయన్నారు. వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం లేదన్నారు. ఈ నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈనెల 23న సిపిఎం పోరుబాట- పాదయాత్ర ఒంగోలుకు చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు తీసుకొని ధర్నాకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు హుస్సేన్, తంగిరాల మహేష్, దారా వెంకటేశ్వర్లు, ఎస్‌కె.హరికిష్ణ, కొమ్మా శ్యామ్, శాఖా కార్యదర్శులు వి.మాల కొండయ్య, జి.ఆదిలక్ష్మి, జి.భీష్మాచారి, లక్ష్మీ నారాయణ, ఎం. సుబ్బారెడ్డి, ధర్నాసి శ్రీనివాసులు, బి. భావ నారాయణ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండలం కెతగుడిపి పంచాయతీ పరిధిలోని చెరువుకిందిపల్లి స్కూలులో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రమణారెడ్డి, ఎస్‌సి కాలనీ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రఫీ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. మహబూబ్‌బీ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అందులో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను కేతగిడిపి పంచాయతీ సర్పంచి దూదేకుల పెద్దమస్తాన్‌ అధ్యక్షతన బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపవిద్యాశాఖ అధికారి సుబ్బారావు, యూపి స్కూల్‌ పేరెంట్స్‌ కమిటీ చైర్మన్‌ చెవుల రమేష్‌, ఎస్‌సి స్కూల్‌ పేరెంట్స్‌ కమిటీ చైర్మన్‌ విజయశేఖర్‌, వైసిపి నాయకులు నూనె కోటిరెడ్డి, సచ్చివాలయ కన్వీనర్‌ పొందూరు మల్లారెడ్డి, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

వైఎస్‌ఆర్‌ పెన్షను కానుక పేదలకు వరమని సుంకేసుల సర్పంచి గుడ్డిపోగు రమేష్‌ తెలిపారు. మండల పరిధిలోని సుంకేసుల సచివాలయం పరిధిలో నూతనంగా పెన్షన్లు మంజూరైన 24 లబ్ధిదారులకు సర్పంచి చేతుల మీదుగా సచివాలయ సిబ్బంది బుధవారం నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుల, మతాలకు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు మండ్ల పెద్దగాలిం, వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ కొర్ర శీనునాయక్‌, ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ వేశపోగు పురుషోత్తం, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎఎన్‌ఎంలకు శిక్షణ

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎఎన్‌ఎంలు మరియు సిహెచ్‌ఒలకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్‌ వెంకటేష్‌, డాక్టర్‌ శివ పార్వతి మాట్లాడుతూ ఈనెల 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సిబ్బంది గ్రామాల్లోని అన్ని కుటుంబాలను సర్వే చేయాలన్నారు. సర్వే ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. వారిని అక్టోబర్‌లో నిర్వహిస్తున్న మెడికల్‌ క్యాంపుకు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ శ్రీలక్ష్మి ,ఎంపిహెచ్‌ఎస్‌ నాగేశ్వరరావు, ఎఎన్‌ఎంలు ,ఎంఎల్‌పిహెచ్‌ఎస్‌లు పాల్గొన్నారు.

చిన్నారి జన్మదిన వేడుకల్లో 'కందుల'

ప్రజాశక్తి-పొదిలి

విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి, నిర్మామహేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్‌ సామంతపూడి నాగేశ్వరరావు మనుమడు చిన్నారి వెంకట నాగవర్ధన్‌ జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొని నాగవర్ధన్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్‌ చప్పిడి రామలింగయ్య, మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు ఆవులూరి యలమంద, టిఎస్‌ఎస్‌ఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్‌, టిడిపి మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్‌ రెడ్డి, ముల్లా ఖుర్దూస్‌, పొల్లా నరసింహారావు, దేవస్థానం చైర్మన్‌ యక్కలి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ వెంకట సైదులుకు సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ఎస్‌ఐగా ఇటీవల వెంకట సైదులు బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా వైసిపి నాయకులు ఎస్‌ఐను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలవేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఎస్‌ఐను అభినందించిన వారిలో వైసిపి మండల, పట్టణ నాయకులు గొలమారి చెన్నారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, గూడూరి వినోద్‌, పులగొర్ల శ్రీనివాసులు, షేక్‌ మస్తాన్‌ వలి, నాయబా, బ్రహ్మారెడ్డి, ముల్లా జాకీర్‌ తదితరులు ఉన్నారు.

ఆర్‌బికెల్లో బ్యాంకింగ్‌ సేవలేవీ..?

- రైతులకు తప్పని తిప్పలు
- రుణాల కోసం
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రైతు భరోసా కేంద్రాల బ్యాంకు సేవలు రైతులకు అందిస్తారని ప్రజాప్రతినిధులు ప్రకటనలు గుప్పించారు. ఆర్‌బికెల్లో బ్యాంకు కరస్పాండెంట్ల (బీసీ)ను నియమించి బ్యాంకింగ్‌ సేవలను అందిస్తామని రెండేళ్ల కిందట ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తమ కష్టాలు తీరుతాయని ఆశపడిన రైతులకు నిరాశే ఎదురైంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు సాగు పెట్టుబడులతో పాటు, ఇతర సేవల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. యర్రగొండపాలెం మండలంలో 21, పుల్లలచెరువు మండలంలో 18, త్రిపురాంతకం మండలంలో 21, పెద్ద దోర్నాల మండలంలో 12, పెద్దారవీడు మండలంలో 14 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి.

ప్రకటనలకే పరిమితం..

రైతులు బ్యాంకులకు వెళ్లనవసరం లేకుండా బ్యాంకు ప్రతినిధుల (బీసీ)ను నియమించి రైతు భరోసా కేంద్రాలకు మ్యాపింగ్‌ చేశారు. ఆన్‌లైన్‌ సేవలపై అవగాహన కల్పించారు. వీరికి బ్యాంకులే అవసరమైన సామగ్రిని సమకూర్చి రోజుకు రెండు గంటల పాటు రైతు భరోసా కేంద్రాల్లో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. వీరి ద్వారా రూ.10 వేల వరకు నగదు జమ, బదిలీ చేయవచ్చు. రూ.20 వేలు తీసుకొనేలా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా సేవలు అమలు కాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం కుంటుపడింది.

ఆన్‌లైన్‌ సేవలు లేకపోవడంతో..

పుల్లలచెరువు మండలంలోని మల్లాపాలెం రైతులు బ్యాంకు సేవల కోసం 12 కిమీ దూరంలోనున్న యర్రగొండపాలెం రావాల్సి ఉంది.యర్రగొండపాలెం మండల పరిధిలోని గంజివారిపల్లి రైతులు కూడా 12 కిమీ దూరంలో ఉన్న యర్రగొండపాలెం రావాల్సి ఉంది. త్రిపురాంతకం మండలంలోని దువ్వలి గ్రామ రైతులు 12 కిమీ దూరంలో ఉన్న త్రిపురాంతకం వెళ్లాల్సి ఉంది.పాలుట్ల రైతులైతే 47 కిమీ దూరంలో ఉన్న యర్రగొండపాలెం వచ్చి బ్యాంకు సేవలను వినియోగించుకోవాల్సి వస్తోంది. పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని రైతులకు కూడా బ్యాంకులు 12 నుంచి 15 కిమీ దూరంలో ఉన్నాయి. దీంతో బ్యాంకు సేవలకు ఇబ్బందులు పడుతున్నారు.

ఆన్‌లైన్‌ సేవలు అందుబాటులోకి తేవాలి

పాశం వెంకటేశ్వర్లు, రైతు, కుందంపల్లి

రైతు భరోసా కేంద్రాల్లో ఆన్‌లైన్‌ సేవలు అందుబాటులోకి తెచ్చి రైతులను ఆదుకుంటే ప్రయోజనంగా ఉంటుంది. లేకుంటే రైతు భరోసా కేంద్రాలు ఉన్నా నిరూపయోగమే. గతంలోలా ప్రతి చిన్న పనికి బ్యాంకుకు వెళ్లాల్సిందే. అందుకోసం ఒకరోజంతా కేటాయించాల్సి వస్తోంది. రైతు భరోసా కేంద్రాల్లో ఆన్‌లైన్‌ సేవలను అందుబాటులోకి తెస్తే రైతులకు బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.

త్వరలో బ్యాంకు సేవలు అందేలా చర్యలు

నీరజ, ఏడీపి, యర్రగొండపాలెం

రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంకింగ్‌ సేవలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయి. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహించడం లేదు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలోనే బ్యాంకు సేవలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

ప్రజల వద్దకే పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

ప్రజల వద్దకు పాలనతో పాటు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలోని 35వ వార్డులో ఆ వార్డు ఇన్‌ఛార్జి, మున్సిపల్‌ కో ఆప్షన్‌సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇంటింటికి తిరిగారు. అర్హత కలిగి ఎవరికైనా సంక్షేమ పథకం రాలేదంటే తమకు చెప్పాలన్నారు. ఆ పథకం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే తాము ఇంటింటికీ తిరుగుతున్నామని చెప్పారు. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పాలన దగ్గరైందన్నారు. జగన్‌ పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌, వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్‌ ఇస్మాయిల్‌, వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ గొలమారి శ్రీనివాసరెడ్డి, మార్కెట్‌ యార్డు మాజీ చైర్మన్‌ గుంటక సుబ్బారెడ్డి , కష్ణవేణి, వైసిపి నాయకులు ముత్తారెడ్డి వెంకటరెడ్డి, సిహెచ్‌.శ్రీనివాసులు, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, కమిషనర్‌ గిరికుమార్‌, డిఇ షేక్‌ సుభానీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ నాయబ్‌రసూల్‌, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముళ్లచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చెట్ల తొలగింపును ప్రారంభిస్తున్న నాయకులు

యర్రగొండపాలెం నుంచి చెర్లోతండా వరకూ రోడ్డుకు ఇరువైపుల ముళ్ళ చెట్లతో రహదారి మూసుకు పోయింది. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం గురించి వైసిపి ఎస్‌టి సెల్‌ జిల్లా అధ్యక్షులు పి.రాములు నాయక్‌ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సురేష్‌ తన సొంత నిధులతో రహదారికి ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లను తొలగించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అందులో భాగంగా రహదారికి ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లను తొలగించే పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి ఎస్‌టి సెల్‌ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్‌ మాట్లాడుతూ రహదారికి ఇరువైపు ముళ్లచెట్లు ఉండటంతో రాత్రులందు యర్రగొండపాలెం నుంచి చెర్లోతండాకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని చెప్పారు. బైకుపై వెళ్లేటప్పుడు ముళ్ల కంపలు కళ్లకు తగులుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి సురేష్‌ ముందుకు వచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరయ్య, చిన్న మంత్రు నాయక్‌, యోగే నాయక్‌, కాశీ నాయక్‌, మల్లయ్య, గ్రామస్తులుపాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ : వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

గడప గడపకూ ముగింపు కార్యక్రమంలో అశోక్‌బాబు

కొండపి నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారంతో ముగిసింది. మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న 40 గడపలను బుధవారం పర్యటించడంతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పరిపూర్ణంగా ముగిసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అశోక్‌ బాబు మాట్లాడుతూ పేదల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌ మోహన్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కొండపి నియోజకవర్గంలో 229 రోజుల పాటు 90 సచివాలయాల పరిధిలో 1,03,616 గడపలను సందర్శించి ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు అశోక్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్‌ మండల కన్వీనర్‌ చింతపల్లి హరిబాబు, టంగుటూరు పిఏసిఎస్‌ అధ్యక్షులు రావూరి ప్రవీణ్‌, ఎఎంసి డైరెక్టర్లు కొమ్ము సురేంద్ర, టంగుటూరి రామకష్ణ, జమ్ములపాలెం పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, నాయకులు ఉప్పలపాటి సుబ్బరాజు, ఉప్పలపాటి శివరామరాజు, ఉప్పలపాటి నాగరాజు, చక్కా రాజేశ్వరరావు, కొమ్ము బుజ్జి, దుగ్గిరాల పేర్రాజు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : ఎస్‌ఐ

ప్రజాశక్తి- రాచర్ల

వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్‌ విగ్రహాలు, పందిళ్ళు మండపాలు ఏర్పాటు, ఊరేగింపుకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎస్‌ఐ కష్ణ పావని కోరారు. ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్‌ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసుకొనేవారు పంచాయతీ, పోలీస్‌,అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు.

ప్రజాశక్తి
7
గురువారం 14 సెప్టెంబర్ 2023

చినుకు పడితే చెరువులా 'పాత బస్టాండ్'

ప్రజాశక్తి - బాపట్ల

కొద్దిపాటి వర్షానికే బాపట్ల పాత బస్టాండ్ చెరువుగా మారుతోంది. పట్టణంలో జిబిసి రోడ్డు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇటీవల పాత బస్టాండ్ రోడ్డును ఎత్తు పెంచకుండా గుంటగా ఉన్న రోడ్డునే తారుతో వేశారు. చిన్న పార్టీ వర్షం కురిసినా బస్టాండ్లో కూర్చున్న ప్రయాణికులు బస్సె క్కాలంటే మోకాల్లోతు నీళ్లలో దిగి బస్సు ఎక్కాల్సి వస్తోంది. అయితే రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ప్రయాణికులు వేచి ఉండే బస్టాండ్ వద్ద రోడ్డు ఎత్తు పెంచకుండా గతంలో పల్లంగా ఉన్న కంకర రోడ్డుపైనే తారు వేసి రోడ్డు పనులు పూర్తి చేశారు. ఈ రోడ్డుకు మూడువైపుల రోడ్డు ఎత్తుగాఉంది. బస్సులు ఆగి ప్రయాణికులు దిగి, ఎక్కే చోటే రోడ్డు ఎత్తు లేకపోవడంతో వర్షం కురిస్తే ప్రయాణికులపాట్లు అంతా ఇంత కాదు. పిల్లలు, వృద్ధులతో బస్సు ఎక్కే ప్రయాణికులకు పెద్ద ఇబ్బందిగా మారుతుంది. వర్షం నీటిలో దిగి బస్టాండులో

వర్షం కురిస్తే ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న పాతబస్టాండు

ఆగి ఉన్న గుంటూరు, విజయవాడ, రేపల్లె, నిజాంపట్నం, మచిలీపట్నం, కొత్తపాలెం వెళ్లాల్సిన బస్సులు ఎక్కాల్సి వస్తోంది. ఇదిలా ఉండగా గతంలో పట్టణంలో రోడ్లు విస్తరణలో భాగంగా రైల్వే స్టేషన్, డిఎస్పీ ఆఫీస్ ఎదురు రోడ్డును విస్తరించారు. ఇంజనీర్ల అవగాహన లేని నిర్వాహకంతో రైల్వే స్టేషన్ ఎదురు వర్షం కురిస్తే రైల్వే స్టేషన్ రోడ్డు ఎదురు మోకాళ్ల లోతు నీరు నిలబడే పరిస్థితి ఏర్పడింది. దీంతో రైల్వే ప్రయాణికు, పాదాచారులకు, వచ్చే పోయే వాహనాలకు తీవ్రమైన ఇబ్బందిగా ఉంది. గత రెండేళ్లుగా ఈ ప్రాంతంలో సమస్యను పట్టణ ప్రజలు ఎంఎల్ఎ కోన రఘుపతి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రత్యేకంగా రైల్వే స్టేషన్ వద్ద వర్షపు నీరు తొలగింపునకు శాశ్వత పరిష్కారానికి రెండు ప్రధాన రైల్వే ద్వారాల ఎదురు వేసిన రోడ్డును పగలగొట్టి రెండు ప్రధాన గేట్లు ఎదురు రెండు కల్వర్టులు నిర్మించారు. అదికాక రైల్వే స్టేషన్ ప్రహరీ వైపు ఫుట్ పాత్ అంచున సైడ్ కాలువ కొత్తగా తీయాల్సి వచ్చింది. ఇదంతా రోడ్డు వేసే సమయంలోనే ఇంజనీరింగ్ అధికారులు సరిచూసుకొని ఉంటే అదనంగా ఖర్చయ్యేది కాదని ప్రజలు అంటున్నారు. ఇంజనీర్ల అవగాహనలోపం ప్రజలకు శాపంగా మారింది. చేసిన పనులనే చేస్తూ నిధులు వృధా చేస్తున్నారు తప్ప ప్రజలకు సౌకర్యం కలగడంలేదు. బస్టాండుకు చుట్టూ రోడ్లు ఎత్తులేపి బస్సులు ఆగేచోట పల్లంగా వదిలేయడం ప్రజలకు సమస్యగా మారింది.

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ కె వాణి

పౌష్టికాహారం తప్పనిసరి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ : గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పావులూరు ఐసిడిఎస్ సెక్టారు సూపర్ వైజర్ కె వాణి సూచించారు. మండలంలోని భీమవరంలో జరిగిన పౌష్టికాహా రోత్సవాల్లో ఆమె మాట్లాడారు. చిన్నారులకు తినిపించాల్సిన ఆహారం గురించి తల్లులకు వివరించారు. కార్యక్రమంలో జిఎంఎస్‌కె నాగకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి చెంచులక్ష్మి, డి ఎస్తేరురాణి పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - పర్చూరు : వినాయక చవితి పండుగ రోజు నండి నిమజ్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవంఛనీయ సంఘటనలు తలె తతకుండా శాంతి యుత వతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సిహెచ్ చెంచు ప్రసాద్ కోరారు. ముందస్తత చర్యలలో భాగంగా ప్రజలకు నిబంధనలు సూచించా మని అన్నారు. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవలనే నిర్భాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని కోరారు.

గుడ్డ సంచులు ఆవిష్కరిస్తున్న మేనేజర్

పర్యావరణం అందరి బాధ్యత

ప్రజాశక్తి - చీరాల : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని స్టేట్ బ్యాంక్ ముఖ్య కార్యా నిర్వహణాధికారి రామానాయుడు అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వస్తువులు అధికంగా వాడటం వల్ల పర్యావరణ సమస్యలు వస్తున్నాయని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కార్యాలయం లో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సదస్సు బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నాగ వీరబద్రాచారి తదితర వక్తలు మాట్లా డారు. మొక్కలు విరివిగా పెంచాలన్నారు. అనంతరం గుడ్డ సంచులను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో కవి వడలి రాధాకృష్ణ, ఏకాంబరేశ్వరరావు, బత్తుల బ్రహ్మారెడ్డి, గాదె హరిహరరావు, యలమందారెడ్డి, శివ కుమార్, ఎంవీ రామారావు పాల్గొన్నారు.

'సెయింట్ ఆన్స్'కు ఐఐఆర్ఎఫ్‌లో 93వ ర్యాంకు

ప్రజాశక్తి - వేటపాలెం

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఐఐఆర్ఎఫ్) 2023 ప్రకారం సెయింట్ ఆన్స్ ఇంజనీ రింగ్ కాలేజీకి దేశంలోని మొదటి 100 సంస్థలలో 93వ సంస్థగా నిలవడం తమ ఘనతను చాటిందని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. నాణ్యత, పనితీరు, బోధన, పరిశోధన, ప్లేస్మెంట్, ఆదాయం, అనుభవం వంటి వివిధ అంశాలను పరిశీలించి ఐఐఆర్ఎఫ్

కళాశాల సెక్రటరీ వనమ రామకృష్ణరావు

ర్యాంకింగ్ నిర్ణయిస్తుందని తెలిపారు. 2023లో చేపట్టిన ర్యాకింగ్‌లో జాతీయ స్థాయిలో 93వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. గత సంవత్సరం తమ కళాశాల జాతీయ స్థాయిలో 105వ ర్యాంకు, రాష్ట్ర స్థాయి లో 5ర్యాంకు ఉండగా ఈ ఏడాది మెరుగైన స్థానం సాధించినట్లు తెలిపారు. న్యూఢిల్లీలోని చాణక్యపురిలో ఈ ఏడాది అక్టోబర్ 18న జరగనున్న ప్రతిష్టాత్మకమైన ఐఐఆర్ఎఫ్ వేడుకలలో ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. అవార్డు ప్రధానోత్సవ సభకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ టిజి సీతారాం హాజరవుతారని తెలిపారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రజలు తనను ఎంతో నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని దేశాయిపేటలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు-2, 4, రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. రూ.61.80లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.40లక్షలతో సచివాలయం నిర్మాణం చేసినట్లు తెలిపారు. వివేకానంద కాలనీ ప్రక్కన దిబ్బల మీద 20ఏళ్ల క్రితం పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు పొజిషన్ చూపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నపుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆ సమయంలో తనకున్న అనుబంధం గురించి

సచివాలయం ప్రారంభిస్తున్న కరణం బలరాం, వెంకటేష్

వివరించారు. చీరాల నియోజకవర్గ ప్రజలకు మేలు చేసేందుకే బాలినేని శ్రీనివాసరెడ్డి, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఒకానొక సందర్భంలో వచ్చిన చర్చలలో కొన్ని చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసి ఒకే ఒకటి అడిగగా, తనయుడు వెంకటేష్ బాబు గురించి తనకు వదిలేయాలని జగన్ మోహన్ రెడ్డి అన్నారని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన సత్రం మల్లేశ్వరరావు, కర్ణ లచ్చారావు మాట్లాడుతూ కరణం బలరామకృష్ణమూర్తి చీరాల ప్రజలకు స్వేచ్ఛ, ప్రశాంతత ఇచ్చారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు నివేశ స్థలాల పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్, ఆర్డీవో సరోజిని, తహశీల్దారు అశోక వర్ధన్, ఎంపీడీవో రూతుమ్మ, వేటపాలెం ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, చీరాల ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, మాజీ సర్పంచి లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, కర్ణ లక్ష్మారావు, బొడ్డు సుబ్బారావు, కర్ణ ప్రసాద్, బట్ట శ్రీను, దంతం మంతు, బట్ట సుబ్బారావు, బండారు విజయ్, ప్రుద్వి చంద్ర మోహన్, సాధు రాఘవ, జిడుగు మస్తాన్, అందే కృష్ణ పాల్గొన్నారు.

ముస్లిముల సామూహిక ప్రార్థనలు

ప్రజాశక్తి - పర్చూరు

రోగాలు పోయి అందరూ ఆరోగ్యంగా ఉండాలని, అందరికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని అల్లాని ప్రార్థిం చారు. మండలంలోని ఉప్పుటూరు లో వాటర్ ట్యాంక్ వద్ద బుధవారం సామూ హిక ప్రార్థనలు చేశారు. పవిత్ర ఖురాన్ ప్రకారం ప్రవక్త మొహమ్మద్ ముస్తఫా రసూల్ తన అనారోగ్యం పోవాలని చివరి బుధవారం ప్రార్థనలు చేశారని మత పెద్ద

అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థన

షేక్ ఆషాబి తెలిపారు. ప్రార్థనల అనంతరం ఆయన పూర్తి ఆరోగ్య వంతు డిగా మారిపోయినట్లు ఆమె వివరిం చారు. దానికి గుర్తుగా రాష్ట్రంలో ఉన్న రోగులందరు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అనంతరం అందరికి ఫలహారాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో షేక్ నూర్జహా, షేక్ ఖాతుంబి, షేక్ మైమున్, షేక్ కామిలా, షేక్ ప్యారి, షేక్ ఖాజాబి, షేక్ బషీరున్, షేక్ ఖాసీంబి, షేక్ ఖాదర్బి, షేక్ షాకిరున్, సయ్యద్ మహబూబ్బి పాల్గొన్నారు.

పెన్షన్లు ఇస్తున్న అడవిపాలెం సర్పంచి హనుమంతరావు

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- సంతమాగులూరు

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండలంలోని అడవిపాలెం సర్పంచి దిండు హనుమంతరావు తెలిపారు. కొత్తగా పెన్షన్లు మంజూరైన 16 మందికి బుధవారం సచివాలయంలో ఆయన అందజేశారు. గత టిడిపి ప్రభుత్వంలో లాగా వేచి చూడకుండా ఇంటికే పెన్షన్లు పంపేలా సిఎం జగన్ వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సమత, వీఆర్వో కరీముల్లా పాల్గొన్నారు.

పూడికతీత పనులు చేయిస్తున్న కార్యదర్శి శ్రీనివాసరావు

మురుగు పూడికతీత పనులకు చర్యలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రామంలో నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. డిపిఓ రాంబాబు అధికారులను మంగళవారం హెచ్చరించిన నేపథ్యంలో సాయంత్రానికి ప్రోక్లెన్ ద్వారా పుడిక తీత చేపట్టారు. ప్రస్తుతం నిల్వ ఉన్న మురుగునీటిని బయటకు తరలించారు. అయితే వర్షాలు పడితే మరోమారు ముంపుకు గురికాక తప్పదు. ఈ ఏడాదికి కచ్చా డ్రెయిన్లో మురుగునీటి పారుదలకు చర్యలు తీసుకున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపాలని ఆ ప్రాంతవాసులు కోరుచున్నారు. మురుగు నిల్వ ఉన్న సొంత స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి రానున్న వేసవిలోనైనా మెరకలు తోలుకునే విధంగా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రత్యేక అధికారి, జెడి హనుమంతరావు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, కార్యదర్శి కోట శ్రీనివాసరావు, సర్పంచి ధారా రవికిరణ్మయి, నాయకులు చెన్నయ్య ఉన్నారు.

ఆపరేషన్ స్వేచ్ఛపై అవగాహన ర్యాలి చేస్తున్న షాడోస్ సంస్థ

ఆపరేషన్ స్వేచ్ఛపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

చైల్డ్ అండ్ బాండెడ్ లేబర్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ప్రభుత్వం, పోలీస్, సివిడిస్, లేబర్ మరియు లైన్ డిపార్ట్మెంట్స్ డ్రైవ్ నిర్వహించారు. ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమాన్ని పోలీస్, లేబర్ డిపార్ట్మెంట్, షాడోస్ స్వచ్ఛంద సంస్థ బుధవారం నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసం నినాదంతో తనిఖీలు చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆపరేషన్ స్వేచ్ఛ నిర్వహించారు. హోటల్స్, మెకానిక్ షెడ్స్‌లో తనిఖీలు చేశారు. రైల్వే స్టేషన్ ప్రాంతంలో స్టేషన్ కమాండర్ శ్రీనివాసరావు, సిటిఐ శ్రీనివాసులు కలిసి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. స్వేచ్ఛ, హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చీరాల, పర్చూరు కార్మిక అధికారులు రామకృష్ణ, అబ్రహం, పోలీస్ శాఖ రాజు, షాడోస్ ప్రతినిధి ఏ రాజా సువి సాల్మన్, బి భాగ్యలక్ష్మి, కుసుమ పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

- బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి
- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

విద్యార్థులు సోషల్‌మీడియాకు దూరంగా ఉండి.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి సూచించారు. స్థానిక కేఎస్‌కే మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'సోషల్‌మీడియా.. విద్యార్థులపై దాని ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు పి.మనోజ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రమాదేవి మాట్లాడుతూ ఆడపిల్లల చదువులకు అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయని.. వాటిని అధిగమించి ఉన్నత స్థానాల వైపు మొగ్గుచూపాలన్నారు. నేటి ఆడపిల్లలకు ఇంటిలోనూ, సమాజంలోనూ అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని అధిగమించేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో సామాజిక మాధ్యమాల విస్తృతి పెరిగిపోయిందని, సెల్‌ఫోన్ వాడకం, ఇంటర్నెట్ వినియోగంతో విద్యార్థులకు నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడి.. దాని ద్వారా అమ్మాయిల జీవితాలు చిక్కుల్లో పడి ప్రమాదాలకు కూడా కారణమవుతున్నాయన్నారు. సోషల్‌మీడియాను వినియోగించుకునే క్రమంలో మనం చేసే స్నేహాలు, చదువులు.. జీవితంలో ముందుకు తీసుకెళ్లే విధంగా ఉపయోగపడాలని, చదువులకు ఆటంకం కలిగించే వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ద్వారా ఏర్పడిన పరిచయాలతో ప్రమాదంలో పడిన అమ్మాయిల కేసులే అధికంగా ఉన్నాయన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ ప్రసాద్ సమాజంలో విద్యార్థులపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఎస్ఎఫ్ఐ అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, వాటికి విద్యార్థులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హైమా, జగదీష్, విద్యార్థినులు పాల్గొన్నారు.

సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-గిద్దలూరు

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్, ఎమ్మెల్యే

స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ తెలి పారు. బుధవారం పట్టణంలోని చీతిరాల వెంకటేశ్వర్లు కళ్యాణ మండపంలో నిర్వహించిన మండలస్థాయి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అన్నా రాంబాబు, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులుతో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తున్నారని, ఈ పరిస్థితుల్లో మార్పు తెచ్చేలా అధికార యంత్రాంగమే వారి వద్దకు వెళ్లేలా ప్రతి మండలంలో 'జగనన్నకు చెబుదాం' పేరుతో స్పందన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మొత్తం 408 అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి అర్జీని సహేతుకంగా, సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. శాసనసభ్యులు అన్నా రాంబాబు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుగా గిద్దలూరు మండలాన్ని ఎంపిక చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్తే పరిష్కారం అవుతాయనే విశ్వాసంతో ప్రజలు వచ్చారని, అర్జీదారులు సంతప్తి చెందేలా అధికార యంత్రాంగం వీటిని పరిష్కరించేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, ఎంపీడీవో హేమలత, మున్సిపల్ కమిషనర్ రామకష్ణయ్య, తహసిల్దార్ సీతారామయ్య, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు వెంటనే పరిష్కరించేలా చర్యలు

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్లపాలెం

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కర్లపాలెం మండల కేంద్రం, పెద్దింటమ్మ ఫంక్షన్ హాల్‌లో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రతిరోజూ పరిశీలించాలన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం రీ ఓపెన్ అర్జీలను అర్జీదారుల వద్దకు వెళ్లి విచారణ చేసి పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎక్కువగా భూములకు, గహాలకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.వి.ఎస్.ఎన్.మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ విద్యాసాగర్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్,గనుల శాఖ ఏ.డి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లూ చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో పరిస్థితులపై రాష్ట్ర ముఖ్య మంత్రితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలూ తీసుకున్నామని చెప్పారు. ఈనెల 15వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఇంటింటా సర్వే నిర్వహించడానికి ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చామన్నారు. వైద్య, ఆరోగ్య సిబ్బందిని బందాలుగా నియమించామన్నారు. ఒక గ్రామంలో ఈనెల 25వ తేదీన ప్రయోగాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించిన మాదిరిగానే వైద్య ఆరోగ్య శిబిరాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని రాష్ట్ర ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కింద లబ్ధిదారులకు

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రంజిత్‌బాషా

పౌష్టికాహార కిట్లు పంపిణీ మాదిరిగానే మందులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. సుస్థిరాభివద్ధి లక్ష్యాలు పోర్టల్ లో నమోదైన వివరాల ఆధారంగా పోషణ లోపం, తీవ్ర పోషణ లోపానికి గురైన చిన్నారులను గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. మెరుగైన వైద్యంతో పాటు పోషణ కిట్లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. పేదలందరికీ రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నాలుగు విడతలుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో నిర్వహించాలన్నారు. వైద్యం కోసం ప్రజలు అప్పుల బారిన పడకుండా ఉండడానికే ఇంటింటికి వచ్చి వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. 45 రోజులలో కార్యక్రమాలను ముగించేలా ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో కార్యక్రమాల నిర్వహణకు వైద్యులను నియమించాలన్నారు. కార్యక్రమాల నిర్వహణ బాధ్యత మండల తహశీల్దార్, ఎంపీడీవోలదేనన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, డిఆర్ఓ ఏవిఎన్ఎస్ మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, డీఈవో పీవీ రామారావు, డిపిఓ డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి 'ఆయుష్మాన్‌భవ' ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆరోగ్య సంరక్షణ పథకాలపై అవగాహన పెంచడం, ఆరోగ్య సంరక్షణ సేవలను సంతప్తి స్థాయిలో అందించడానికే ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన కార్యక్రమాలలో భాగంగా రూపొందించిన పోస్టర్లను బుధవారం తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఆయుష్మాన్‌భవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి మొదలై డిసెంబర్ 31 తేదీ వరకు కొనసాగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి వారం క్షేత్రస్థాయిలో ఆయుష్మాన్ ఆరోగ్య మేళాలు నిర్వహించాలన్నారు. ప్రసూతి, గైనకాలజీ, పీడియాట్రిక్స్, సర్జరీ, ఇ.ఎన్.టి, నేత్రాలు, సైకియాట్రిక్ మొదలైనవాటిలోని నిపుణుల సేవలను సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రాల స్థాయిలోకి అందించాలన్నారు. గ్రామాలలో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పోషకాహార కమిటీ, పట్టణ స్థానిక సంస్థ నేతత్వంలోని గ్రామీణ ప్రాంతాలకు గ్రామ స్థాయి సభలు, పట్టణ ప్రాంతాలకు వార్డు స్థాయి సభలు అక్టోబర్ రెండో తేదీన నిర్వహించాలన్నారు. రక్తదానంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే అవయవ దానం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి, మరణం తర్వాత అవయవాలను దానం చేస్తామని ప్రతిజ్ఞ చేసేలా ప్రజలను చైతన్యపర్చాలన్నారు. ఆయుష్మాన్ ఆప్కే ద్వారా 3.0 ఆయుష్మాన్ కార్డుల పంపిణీ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు విస్తతంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డీఆర్వో ఏవిఎన్ఎస్.మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిండ గర్భధారణ ప్రక్రియ ద్వారా

ఒంగోలు జాతి కోడెదూడ జననం

జన్యు పరిరక్షణ ప్రయోగం విజయవంతం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

అధునాతన సాంకేతికత ద్వారా ఒంగోలు జాతి జన్యు పరిరక్షణ లక్ష్యంగా మండలంలోని చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రం పశువైద్యులు చేపట్టిన ప్రయోగం విజయవంతమైనట్లు క్షేత్రం డీడీ బి.రవి తెలిపారు. ట్రాన్స్‌పజైనల్ ఆల్ట్రాసౌండ్ గైడెడ్ ఒవెమ్ పికప్ మరియు ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీతో గత ఏడాది నవంబరులో ఉమ్మడి ప్రకాశం జిల్లా బొల్లాపల్లి శ్రీలక్ష్మినరసింహాస్వామి దేవస్థానం గోశాల ఆవులో (అద్దె గర్భం సరోగసి) మేలురకం ఒంగోలు జాతి పిండాన్ని చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రంలోని పశువైద్యులు డాక్టరు సోమశేఖర్ పిండ గర్భధారణ ప్రక్రియ ద్వారా విజయవంతంగా ప్రవేశపెట్టారు. తద్వారా ఆవు గర్భం దాల్చి మంగళవారం రాత్రి మేలుజాతి ఒంగోలు కోడెదూడకు జన్మనించింది. ఆ దూడ ఆరోగ్యంగా ఉంది.

పరిశోధన సాగిందిలా..

పశుగణాభివద్ధి సంస్థ పశువైద్యులు డాక్టర్ శ్రీమన్నారాయణ మేలుజాతి ఒంగోలు ఆవునుండి అండాలను సేకరించగా లాంపార్మ్ శాస్త్రవేత్త శ్రీకాంత్ వాటిని ఇన్విట్రో పెర్టిలైజేషన్ మేలుజాతి ఆంబోతు వీర్యంతో ఫలధీకరణ చేసి ఏడు రోజులు ప్రయోగశాలలో శాస్త్రీయ విధానంలో పిండాలుగా మార్చి ద్రవనత్రజనిలో భద్రపరిచారు. సరోగేట్ (అద్దె గర్భం) ఆవును కోలలపూడి డాక్టర్ మాధవీలత ఎంపిక చేయగా క్షేత్రంలోని ఆవు ఎదగా వచ్చిన ఏడో రోజు భద్రపరిచిన పిండాన్ని ఆవు గర్భంలో ప్రవేశ పెట్టడానికి క్షేత్రం డాక్టర్ సోమశేఖర్ తన సేవలను అందించారని రవి తెలిపారు. మాములు పద్ధతి ద్వారా అయితే ఆవు జీవితకాలంలో కేవలం 8 నుండి 10 దూడలు మాత్రమే జన్మనిస్తుందన్నారు. జన్యుపర పద్ధతి ద్వారా అయితే ఒక్క ఆవులో 150 పిండాల వరకు జన్యుమార్పిడి చేసి సుమారు 50 నుండి 60 దూడలు పొందవచ్చన్నారు చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రం కార్యనిర్వాణాధికారి శ్రీనివాసరావు, గుంటూరు లాం పశు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త ముత్తమరావు మాట్లాడుతూ మేలుజాతి పశువులను తక్కువ సమయంలో వద్ధి చేయటానికి.. ఐవిఎఫ్ఇటి ప్రయోగం అనుకూలమైన పద్ధతి అని పేర్కొన్నారు. ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివద్ధి సంస్థ, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్త కార్యాచరణ ద్వారా రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా ఎల్ఐవిఎఫ్ పిండగర్భ ధారణ పథకం చేపట్టి దేశీయ జాతుల పిండాలు ఉత్పత్తి చేసి వాటి పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.

పిండ గర్భధారణ ప్రక్రియ ద్వారా జన్మించిన కోడెదూడతో అధికారులు

దూడను సందర్శించిన పశువైద్యులు

జన్యుపరిరక్షణ లక్ష్యంగా చదలవాడ పశు క్షేత్రం పశువైద్యులు చేపట్టిన ప్రయోగం ద్వారా జన్మించిన ఒంగోలు జాతి మేలురకమైన కోడెదూడను బుధవారం పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టరు రమేష్, సహాయ సంచాలకులు డాక్టరు పద్మావతి, డిడి రవి, పశువైద్యులు సోమశేఖర్, విజయకుమార్‌రెడ్డి, మాధవీలత సందర్శించారు.